COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం:**

**తేది: 10 ఆగస్టు, 2018,**

**విజయవాడ.**

## మెడికో శిల్ప మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి.

రుయా మెడికల్ యూనివర్సిటీ మెడికో శిల్పను వేధింపులకు గురి చేసి ఆమె ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేసు విచారణలో పారదర్శకంగా వ్యవహరించాలని, నిర్భయ చట్టం క్రింద కేసు నమోదు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

శిల్ప ఫిర్యాదుపై విచారణ కమిటీ నివేదిక ఇంతవరకు బయటకు రాకపోవడం వెనుక అధికార పార్టీ పెద్దల ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు వస్తున్న నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిజానిజాలను వెల్లడించాల్సిన అవసరం ఉన్నది. విచారణ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలి. మహిళల రక్షణకోసం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్స్ సమర్ధవంతంగా పని చేసేలా చూడాలి. ప్రభుత్వం జోక్యం చేసుకుని డాక్టర్ శిల్ప కేసు విచారణను వేగవంతం చేసి, నిందితులకు సత్వరం శిక్షపడేలా చర్యలు తీసుకోవాలి. బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ(యం) కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి